విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

జిల్లాలో 7.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

కలెక్టరు సుమిత్ కుమార్

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో రబీ సీజనులో పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అందించి ధాన్యం సేకరణ చేపట్టా లని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశిం చారు.గురువారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో రాబోయే రబీ

సీజనులో ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్యతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రబీ పంట అంచనా 9.45 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కాగా, 7.50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యంగా కార్యాచరణను అమలు చెయ్యవలసి ఉందన్నారు. మిల్లర్లు, అధికారుల మధ్య సమన్వయం అతిముఖ్యమని, 324 రైతు భరోసా కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు 1 కోటి 80 లక్షల గోనెసంచులు సిద్ధం చేసి, జిల్లాలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో తగినన్ని నిల్వలు పెట్టాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా, రైతు భరోసా కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. సాధారణ ఎన్నికల విధులు, ధాన్యం సేకరణ పనులను సమాంతరంగా నిర్వర్తించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కోసం మండల స్థాయి సేకరణ కమిటీలను నియమించినట్టు తెలిపారు. 211 పెద్ద, చిన్న రైసు మిల్లులను గుర్తించి, వాటికి కస్టోడియన్ అధికారుల నియామకం జరిగినట్లు తెలిపారు. సేకరణ లక్ష్యాలను సాధించడం కోసం హమాలీలతో పాటు 2,600 వాహనాలను సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు, డియస్వో యన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, యఫ్ సిఐ మేనేజరు రంజిత్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమామ హేశ్వరరావు, జిల్లా కోఆపరేటివ్ అధికారి యం.నాగరాజు, జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి వి.వి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పరస్పరం సహకరించుకుంటూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరగ డానికి పరస్పరం సమన్వయం చేసు కుందామని ఏలూరు జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రాబోవు

సాధారణ ఎన్నికలకు సంబంధించి అంతర రాష్ట్ర సరిహద్దు మీటింగును అన్ని జిల్లాల చెక్ పోస్టులు, అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్ పోస్ట్ డీఎస్పి, సిఐ, ఎస్ఐలు కొత్తగూడెం, ఏలూరు జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే జనరల్ ఎలక్షన్‌కు సంబంధించి ఇరు రాష్ట్రాల పోలీస్, ఎన్నికల విధి నిర్వహణ సిబ్బంది పరస్పరం సహకరించుకుంటూ ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, లోపరహితంగా నిర్వ హించుటకు ఒకరినొకరు సహకరించుకుంటూ సమాచారాన్ని మార్పిడి చేసుకుంటూ, సరిహద్దు చెక్‌పోస్ట్‌లను బలోపేతం చేసుకుందామని నిర్ణయించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పి జి. స్వరూపారాణి,ఎస్. ఇ.బి అదనపు ఎస్పి ఎన్. సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

సి-విజిల్ ఫిర్యాదు బహిర్గతంపై కలెక్టర్ సీరియస్

- ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్, ఎంపిడిఓకు షోకాజ్ నోటీసు

విశాలాంధ్ర-ఏలూరు: సి-విజిల్ ఫిర్యాదు బహిర్గతం సంఘటనకు సంబంధించి విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు చేబ్రోలు గ్రామ సచివాలయం 1 పంచాయతీ కార్యదర్శి బి.వి. రవిచంద్ర కుమార్, ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్-కం -టైపిస్ట్ బి. అమృత లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉంగుటూరు మండల ఎంపిడిఓ శర్మకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించబోమన్నారు. సి-విజిల్ ఫిర్యాదు బహిర్గతం కావడంపై విచారణ చేశామని, సంబంధిత పంచాయతీ సెక్రటరీ ఎంసీసీ నోడల్ అధికారి అయిన ఎంపిడిఓ కు పంపగా, సదరు స్క్రీన్ షాట్ ను ఎంపిడిఓ పంచాయతీ సెక్రెటరీ వాట్సాప్ గ్రూప్ లో పెట్టగా ఇదే స్క్రీన్ షాట్ ను చేబ్రోలు పంచాయతీ సెక్రటరీ ఒక పార్టీ వ్యక్తికి చేరవేయడాన్ని తీవ్రంగా పరిగణించినట్టు తెలిపారు.

రోడ్డుషో, ప్రచారాలకు అనుమతి తీసుకోవాలి

జిల్లా ఎస్పి మేరీ ప్రశాంతి

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: రాష్ట్రంలో ఎన్నికల కోడ్, సెక్షన్ 144 సి.ఆర్.పి.సి అమలులో ఉందని, ప్రచార కార్యక్రమం, రోడ్డు షోలు, ర్యాలీలు, సమావేశాలు, సభలు నిర్వహించుకోవాలన్నా లేదా మైక్‌లో ప్రచారం చేసుకోవాలన్నా ఎట్టి పరిస్థితుల్లోనూ ముందస్తుగా అనుమతి తీసుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతుల కొరకు ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన సువిధ యాప్‌లో ముందుగా పర్మిషన్ కొరకు అప్లికేషన్ నమోదు చేసుకోవాలన్నారు. అప్లికేషన్లో ఎంతమంది పాల్గొంటారు.. ఎన్ని వాహనాలు ఉపయోగిస్తారు.. వాహనాల నంబర్లు, ఎన్ని మైకులు ఉపయోగిస్తారు, ఏ రూట్ లలో వెళ్తారు అనే పూర్తి సమాచారాన్ని అప్లికేషన్‌లో ఖచ్చితంగా పొందుపరచాలన్నారు. అప్లికేషన్‌ను సంబంధిత అధికారులు పరిశీలించి అనుమతి మంజూరు చేస్తారన్నారు. ఊరేగింపు రూట్ మ్యాప్ ముందుగానే ఇవ్వాలన్నారు. ఊరేగింపు ప్రారంభించే ప్రదేశం,ముగించే ప్రదేశం తప్పని సరిగా తెలియపరచాలన్నారు. కుల, మత, వర్గ పరమైన రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని, రాత్రి గం.8 తర్వాత ఏ విధమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. రాజకీయ పార్టీలు అందరూ సదరు విషయం గమనించి తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందవలసినదిగా కోరారు.

ప్రయాణ సమయంలో రూ.50 వేలకు మించి నగదు ఉండకూడదు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-భీమవరం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని అనుసరించి రూ.50 వేలకు మించి నగదును ప్రయాణ సమయంలో తీసుకువెళ్లకూడదని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ప్రజలకు గురువారం ఒక ప్రకటనలో ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.జిల్లాలో ఎన్నికల నియమావళి అమల్లో వున్నందున ప్రజలు ప్రయాణ సమయంలో రు.50 వేలకు మించి నగదును తమవద్ద ఉంచుకో కూడదని తెలిపారు.రూ.10వేలకు మించి విలువకలిగిన వస్తువులను కూడా తమ ప్రయాణ సమయంలో తమతో పాటు తీసుకెళ్లకూడదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పై సూచించిన మొత్తం కంటే ఎక్కువగా తీసుకుని

వెళ్ళవలసిన అవసరం వచ్చినప్పుడు కచ్చితంగా ఆ డబ్బులకు సంబందించిన సమగ్రమైన సమాచారాన్ని ఆధారాలతో సహా తమవద్ద ఉంచుకొని, తనిఖీ అధికారులకు చూపించాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో ప్రజలు అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ కోరారు.

సోషల్ మీడియాతో బహుపరాక్!

- ప్రచార పంథాను మార్చేసిన నేతలు
- కన్సల్టెన్సీకి ప్యాకేజీలు
- నిఘా పెంచిన ఎన్నికల సంఘం

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు: నేడు ఎన్నికలను సోషల్ మీడియా శాసిస్తోంది. దినపత్రికలు సైతం డిజిటల్, స్మార్ట్ ఎడిషన్లు ప్రారంభించాయి. వెబ్ న్యూస్ గురించి చెప్పనవసరం లేదు. 2019 పార్ల మెంటు ఎన్నికలు ఒకెత్తయితే, 2024 ఎన్నికలు మరో ఎత్తు. నేతలు ఎన్నికల ప్రచార పంథాను మార్చేశారు. గతంలోలాగా మైక్‌లు పట్టుకొని ప్రసంగాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇప్పు డంతా సోషల్ మీడియానే. ప్రచారమైనా, విమర్శ లైనా, ఎన్నికల హామీలైనా, ఇంట్లో కూర్చుని ఓటర్లను తమ వైపుకు తిప్పుకోవచ్చు. చైతన్యం తీసుకురావచ్చు. దీనికోసం నేతలు ప్రత్యేకంగా సోషల్ మీడియా టీమ్స్ ఏర్పాటు చేసుకొని రోజువారి కార్యక్రమాల వివరాలు, ప్రజలతో కలిసి ఉండే సందర్భాలను సోషల్ మీడియాలో అప్ డేట్ చేస్తున్నారు.

పార్టీలకు ప్రత్యేక సోషల్ మీడియా వింగ్‌లు

పార్టీలు కూడా ప్రత్యేకంగా సోషల్ మీడియా విభాగాలను ఏర్పాటు చేసుకున్నాయి. పార్టీ కార్యకలాపాలు, ప్రచార వివరాలు ఇలా అన్నింటిని ఈ విభాగం సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ పార్టీకి మైలేజీ తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. కొందరు నేతలు తమ సోషల్ మీడియా ఖాతాలను సొంతంగానే ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోలేక కొందరు, సమయం లేక కొందరు నేతలు కన్సల్టెంట్లను ఏర్పాటు చేసుకొని వారి సహాయం తీసుకుంటు న్నారు. . ప్యాకేజీలు మాట్లాడుకోవడంతో ఎన్నికల వరకు యువతకు ఉపాధి మార్గం సుగమమైంది.

ప్రచారం కోసం కోట్లు ఖర్చు

ఓటర్లను తమ వైపునకు తెచ్చుకునేందుకు పార్టీలన్నీ ఇప్పుడు సోషల్ మీడియాపైనే ప్రధానంగా ఆధారపడ్డాయి. పార్టీలు, అభ్యర్థులు ప్రత్యేకంగా సోషల్ మీడియా టీంలను నియమించు కుంటున్నాయి. లక్షలు ఖర్చుపెట్టి ఆఫీసులను అద్దెకు తీసుకుంటున్నాయి. సోషల్ మీడియాలో రాజకీయాలపై అవగాహన, అనుభవం ఉన్నవారిని తీసుకుంటున్నారు. ప్రత్యర్థులను టార్గెట్ చేయడానికి, తమ తరఫున ప్రచారం చేయడానికి సోషల్ మీడియాను వాడేసుకుంటున్నాయి. ఏ పార్టీ అభ్యర్థులైనా ప్రచారం కోసం కోట్లు ఖర్చు పెట్టేందుకు వెనుకాడటం లేదు. డిమాండ్‌కు తగ్గట్టు డిజిటల్, పొలిటికల్ మార్కెటింగ్ ఏజెన్సీలు నియమించుకుంటున్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు తమ క్లైంట్లుగా ఒక్కో నేత దగ్గర కోట్లు వసూలు చేస్తున్నాయి.

చిక్కితే శిక్ష తప్పదు

ఒకవేళ అడ్మిన్ వివాదాస్పద పోస్ట్ పెడితే ఐటీ యాక్ట్‌తో పాటు ఐపీసీ సెక్షన్ 158 (ఎ) ప్రకారం 5ఏళ్ళ వరకు జైలు శిక్షకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఆన్ లైన్‌లో వేధింపులు, సోషల్ మీడియాలో ట్రోలింగ్‌లు చేస్తే ఐటీ చట్టంలోని 67 ప్రకారం జైలుకు వెళ్లడానికి సిద్ధపడాలి. ఉద్దేశ పూర్వకంగా, లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియాలో పోస్టుల ద్వారా వేధించడం, అదేపనిగా దూషించడం, అవమానించడం చేస్తే ఐపిసి సెక్షన్ 354 ప్రకారం గరిష్టంగా 5ఏళ్ళ వరకు శిక్ష పడొచ్చు. ఎన్నికలవేళ చట్టాలను మరింత పటిష్టంగా అమలు చేస్తుండడంతో తప్పించుకొని అవకాశం ఉండదు. దొరకములే అని నిర్లక్ష్యంగా ఉంటే చిక్కులు తప్పవు. అధునాతన సాంకేతికతతో ఐడి అడ్రస్సుల ఆధారంగా ఏ సెల్ ఫోన్ నుంచి ఎప్పుడు పోస్ట్ చేశారు...? ఎవరు ఎప్పుడు షేర్ చేశారనే విషయాలు పోలీసులు పట్టేస్తారు. నేరస్తులను కటకటాల్లోకి నెట్టేస్తారు.

నిఘా పెంచిన ఎన్నికల కమిషన్

పోటీ చేసే అభ్యర్థులు ప్రచారానికి ఎన్ని రకాల అవకాశాలు ఉంటే... అన్ని దారులను ఉపయో గించుకుంటున్నారు. ప్రచారాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా కొనసాగిస్తున్నారు. అందరి అరచేతిలో ఇప్పుడు స్మార్ట్ ఫోన్స్ ఉన్నాయి. ఇదే ఇప్పుడు ఈజీగా ఓటర్లకు చేరువయ్యేలా చేస్తోంది. సోషల్ మీడియా ప్రచారం ఇప్పుడు ట్రెండ్. ఢిల్లీ నుంచి గల్లీ దాకా జరిగే ప్రతి ఎన్నికలకు సోషల్ మీడియా ప్రధాన భూమిక అయ్యింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఎన్నికల కమిషన్ నిఘా పెంచింది. ఎంసీఎంసీ కమిటీ సోషల్ మీడియా ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించింది. నిబంధనలు అతిక్రమించినా.. రెచ్చగొట్టే పోస్టింగులు చేసినా మత విద్వేషాలు రెచ్చగొట్టినా చర్యలు తీసుకోనున్నారు.

పౌరులు బాధ్యతగా మెలగాలి

సెల్‌ఫోన్ వల్ల ప్రపంచం కళ్ళముందుకు వచ్చిందని సంబరపడాలో... అదే ఉపకరణం వల్ల జీవితాలు గాడి తప్పుతున్నాయని బాధపడాలో తెలియని సందిగ్ధం. ప్రాణాలు మింగేసే స్థాయికి సోషల్ మీడియా ప్రభావం పెరిగిపోవడం మేధావులను సైతం ఆందోళనలోకి నెట్టేస్తోంది. ఈ క్రమంలో ఎన్నికలవేళ సెల్ ఫోన్‌తో అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా లేకపోతే మాత్రం తీవ్ర పరిణామాలకు స్వాగతం పలికినట్లే. ఇష్టానుసారం పోస్ట్ పెట్టేస్తాం... మంచి చెడుతో మాకేం పని షేర్ చేసేస్తాం.. బొటనవేలే కదా లైక్ కొట్టేస్తాం అంటే మాత్రం కటకటాల్లోకి నెట్టేయడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు. పౌరులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎన్నికలవేళ మరింత అవసరమని గుర్తుంచుకోవాలి.

ధర్మాజీగూడెంకు గ్రేడ్-1 కార్యదర్శి నియామకం

విశాలాంధ్ర - లింగపాలెం : మేజరు పంచాయతీ ధర్మాజీగూడెంకు గ్రేడ్-1 కార్యదర్శిని నియమించారు. కొన్నేళ్ళుగా ఇన్‌చార్జిలు పనిచేస్తున్న ఈ పంచాయతీకి ఎట్టకేలకు గ్రేడ్-1 కార్యదర్శిని నియమించారు. ఎన్నికల కోడ్‌కు ముందు నియామకం జరిగింది. గాలాయగూడెం పంచాయతీలో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేస్తున్న స్వరాజ్యలక్ష్మికి గ్రేడ్-1 పదోన్నతి కల్పిస్తూ ధర్మాజీగూడెం పంచాయతీలో నియమించారు. విధుల్లో చేరిన ఈమె బాధ్యతగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

రోజువారి మార్కెట్ వేలం పాట వాయిదా

విశాలాంధ్ర-నరసాపురం: నరసాపురం మున్సిపాలిటీ పరిధిలోని 2024-25 ఆర్థిక సంవత్సరానికి రోడ్డు మార్జిన్‌లో రోజువారి మార్కెట్ కూరగాయలు, పండ్లు పన్ను వసూలు చేసుకునేందుకు పాట

వాయిదా పడింది.ఈ బహిరంగ వేలం ఈ నెల27న ఉదయం గం.11లకు నిర్వహించనున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో గొడ్ల కబేళాలో పన్నులు వసూలు చేసేందుకు పాట నిర్వహించారు. బహిరంగ వేలంలో ఎం. విక్టోరియా రూ. 12వేల 500 హెచ్చు పాటగా పాట దక్కించు కున్నారు.

అన్ని రంగాల ఉన్నతికి కలిసి పని చేద్దాం

విశాలాంధ్ర - నిడమర్రు: అన్ని రంగాల ఉన్నతి కోసం అందరం కలిసి అడుగేద్దామని జనసేన నాయకులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం నిడమర్రు మండలం పెద నింద్ర కొలను తోకలపల్లి గ్రామాల్లో పర్యటించారు. అన్ని రంగాల ఉన్నతి కోసం అందరూ కలిసి ముందుకు అడిగే యాలని

కోరారు. అడవికొలను గ్రామంలో 2వ రోజున జనసేన-టీడీపీ-బీజేపీ పార్టీల ఆధ్వర్యంలో "జనంలోకి జనసేన" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మరాజు స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి గ్రామ ప్రజల ఓటును అభ్యర్థించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ 5 సంవత్సరాల పరిపాలనలో అన్ని రంగాలు నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, వివిధ హెూదాలలో ఉన్న జనసేన-టీడీపీ-బీజేపీ నాయకులు, నియోజకవర్గం నాయకులు, మండల నాయ కులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించండి

విశాలాంధ్ర-ఏలూరు: భగత్ సింగ్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కురెళ్ళ వరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.భారతదేశంలో స్వాతంత్ర పోరాటాన్ని ఉవ్వెత్తున ఉత్తేజపరిచిన విప్లవ కెరటం సర్దార్ షహీద్ భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ మరణించి 93 ఏళ్ళు గడిచినప్పటికీ ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలు నేటికీ మన దేశ యువతకు నిరంతరం ఆదర్శనీయంగా ఉంటున్నాయని తెలిపారు. ఆ మహనీయుని 93వ వర్ధంతి సందర్భంగా ఈనెల 23వ తేదీన ఏలూరు జిల్లా వ్యాప్తంగా వాడవాడలా భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా

నిర్వహించడం ద్వారా ఆయన చేసిన పోరాటాలని గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఏలూరు నగరంలో ఈనెల 23న ఉదయం గం.10లకు ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్‌లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామని అనంతరం సాయంత్రం గం.6లకు అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నుండి చేపల తూము సెంటర్ భగత్ సింగ్ విగ్రహం వరకు కాగడాల ర్యాలీ నిర్వహిస్తా మని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువజనులు భగత్ సింగ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కురెళ్ళ వర ప్రసాద్ కోరారు.

భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా జరపాలి

విశాలాంధ్ర -భీమవరం: బ్రిటీష్ వారి దాస్యశృంఖలాల నుండి దేశాన్ని విడిపించడానికి తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన సర్దార్ భగత్ సింగ్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించాలని ఏఐ వైఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు విజ్ఞప్తి చేశారు. గురువారం భీమవరంలో

జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న విద్యార్థి, యువత వ్యతిరేక విధానాలను భగత్ సింగ్ స్ఫూర్తితో తిప్పి కొట్టాలని కోరారు. శనివారం జరిగే కాగడా ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎఫ్ మాజీ నాయకులు వై.వి.ఆనంద్, ఎం.లక్ష్మీపతి, పాలా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడ్డ ఉద్యోగిపై కేసు

విశాలాంధ్ర - కామవరపుకోట : ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఓ మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ దేవాదాయ శాఖ ఉద్యోగి లక్ష్మీనరసింహరావును అదుపులో తీసుకున్నట్లు తడికలపూడి ఎస్సై జై బాబు తెలిపారు. పోక్సో చట్టం కింద కేసు నమోదుచేసి నిందితుడిని అదుపులో తీసుకుని కోర్టులో హాజరుపరచినట్టు తెలిపారు. నిందితుడు ఏలూరు ఎండో మెంట్ పరిధిలో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: మండలంలోని రెడ్డి గణపవరం గ్రామంలో 25 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు బుట్టాయిగూడెం ఎస్ఐ వెంకన్న తెలిపారు. గురువారం తమకు అందిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో బుట్టాయి గూడెం మండలం రెడ్డి గణపవరం గ్రామంలో వాహన తనిఖీలను నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి ఏపి 37సివి 1068 నెంబరు గల ద్విచక్ర వాహనంపై 25 క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని అక్ర మంగా కలిగి ఉండగా నాయుడు బాలాజీని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, అధీకృత అధికారి Email Id: authorised.officer@muthoot.com, సంప్రదించు వ్యక్తి - ఓంకారేష్ బి - 9902067892

బహిరంగ నోటీసు - ఆస్తి యొక్క వేలం కమ్ విక్రయం

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర ఆస్తుల యొక్క విక్రయం సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 లోని అధికారాలను ఉపయోగించి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట 'కంపెనీ'గా చదువుకొనునది) యొక్క అధీకృత అధికారి ఈ కింద పేర్కొన్న కస్టమర్ల (ఇకమీదట 'రుణగ్రహీతలు'గా చదువుకొనువారు) కు మంజూరు చేసిన హౌసింగ్ రుణ సౌకర్యాలకు సంబంధించి హామీగా పెట్టిన ఈ కింద పేర్కొన్న ఆస్తులను (ఇకమీదట హామీగా పెట్టిన ఆస్తులుగా చదివేది) స్వాధీనం చేసుకోవడమైనది మరియు ఈ కింద పేర్కొన్నట్లుగా రుణగ్రహీతల నుంచి మీరిన బకాయిల చివరి చెల్లింపు జరిగేవరకు భవిష్యత్తు వడ్డీ మరియు దానిపై ఖర్చులతో రావల్సిన మొత్తం బకాయిలకు సంబంధించి ప్రజల నుంచి సీలు వేసిన టెండర్లను ఆహ్వానించడం ద్వారా "ఎక్కడ ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లు", "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రికోర్స్ లేకుండా" ప్రాతిపదిక/షరతులపై హామీగా పెట్టిన ఆస్తిని విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

వ. నం.	రుణగ్రహీత/లు పేరు & రుణఖాతా సంఖ్య	స్వాధీన టైప్& తేదీ	మొత్తం బకాయి (రూ.లు) & వర్తించే భవిష్యత్తు వడ్డీ	రిజర్వు ధర (రూ.)	ఇఎండి ధర (రూ.)
1.	రుణఖాతా సంఖ్య : 11202123219 1.పితాని రవిశంకర్ 2. పితాని మంగతాయారు	భౌతిక స్వాధీనత 06-జనవరి-2024	21-మార్చి-2024 నాటికి రూ.16,96,256.23/-	రూ. 10,00,000/-	రూ. 1,00,000/-

ఆస్తి వివరాలు: షెడ్యూల్-"ఏ"- తనఖాపెట్టిన ఆస్తి వివరాలు-(భూమి కొరకు): పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం ఎస్ఆర్ఓ., జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ, ఆర్.ఎస్.నం. 125/4లో ప్లాట్లుగా విభజించిన ఎసి. 5.49 సెంట్ల భూమి. సదరు ప్లాట్లలో 400 చదరపు గజాలు = 334.448 చదరపు మీటర్ల స్థలము నందు ప్లాట్ నం.ఎ-18గా ఉన్న ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు- ప్లాట్ నం.ఎ-6 నందు స్థలం - 72.0 అ॥లు, ఉత్తరం: 33 అ॥ల వెడల్పు రోడ్డు - 50.0 అ॥లు. పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు - 72.0 అ॥లు. దక్షిణం: ప్లాట్ నం.ఎ-17లో స్థలం-50.0 అ॥లు. షెడ్యూల్ - "బి" - తనఖాపెట్టిన ఆస్తి యొక్క వివరాలు (ఫ్లాట్ కొరకు), షెడ్యూల్-ఎ ఆస్తిలో నిర్మించిన గాయత్రి టవర్స్ నందు రెండవ అంతస్తులో డి.నం.1-3-40/7 ఆధారంగా ఉన్నది, 736 ఎస్ఎఫ్‌టి ప్లింత్ ఏరియా, 36.3 చదరపు గజాల అవిభాజ్య వాటాతో ఉన్న ఫ్లాట్ నం.7. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి మెట్లు మరియు ఉమ్మడి కారిడార్, పడమర: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.

తనిఖీ తేదీ తేదీ & సమయం: 03-ఏప్రిల్-2024 & 04-ఏప్రిల్2024 ఉదయం 10.00 నుండి సాయంత్రం 05.00 వరకు
వేలం తేదీ: 16-ఏప్రిల్-2024 ఉ.10.00 నుంచి మ.03.00 & బిడ్‌ను సమర్పించడానికి చివరి తేదీ: 15-ఏప్రిల్-2024
విక్రయం జరుగు ప్రదేశం: శ్రీ నివాస్, డి.నం. 57-2-15, కిలారువారి వీధి, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010

ఉద్దేశించిన బిడ్డర్లు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆస్తులను తనిఖీ చేయవచ్చు. బహిరంగ వేలం యొక్క నిబంధనలు&షరతులు:- 1) విక్రయం సర్ఫేసి చట్టం, 2002 క్రింద ఉన్న మార్గదర్శకాలకు ప్రకారం ఈ కింద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి మరియు ఉద్దేశించిన బిడ్డర్లు సమర్పించాల్సిన ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు కచ్చితంగా లోబడి ఉంటుంది. 2) ఆస్తి ఏవైనా ఉన్నట్లయితే సదరు రుణ భారాలు సహా "ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రికోర్స్ లేకుండా" షరతులతో విక్రయించబడును. 3) వేలంలో ఉన్న ఆస్తులను పైన పేర్కొన్న నిర్దిష్ట తేదీ &సమయంలో తనిఖీ చేయవచ్చు. ఆస్తుల తనిఖీ లేదా టెండర్ల సమర్పణకు సంబంధించి ఏవైనా సందేహాల కోసం, దయచేసి పైన పేర్కొన్న సంప్రదింపు నంబర్లలో సంబంధిత స్థానాల్లోని అధీకృత అధికారులను సంప్రదించండి. ఆసక్తిగల కొనుగోలుదారులు పై ఆస్తి కోసం రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఈఎండి)కి గాను "ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్"కు పేరిట ముంబయిలో చెల్లుబాటయ్యే డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సీల్డ్ కవర్‌లో తమ ఆఫర్‌లను పంపవచ్చు. 4) ఉద్దేశిత బిడ్డర్ ఆఫర్ డాక్యుమెంట్‌లతో పాటు ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన పాన్ కార్డ్ కాపీని మరియు బిడ్డర్ గుర్తింపు రుజువు మరియు పాస్‌పోర్ట్ కాపీ, ఎలక్షన్ కమిషన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి నివాస రుజువు మొదలైనవాటిని కూడా జత చేయాలి. 5) ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్తిని రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించడం జరగదు. 6) వేలంలో పాల్గొనే బిడ్డర్లు నిర్ణయించిన రిజర్వు ధరకు అదనంగా తమ ఆఫర్‌ను రూ.10000/- గుణిజాలలో పెంచుకునేందుకు అనుమతించబడతారు. 7) పేర్కొన్న ఆస్తులకు సంబంధించిన అన్ని బకాయిలు మరియు అవుట్‌గోయింగ్‌లు అనగా., మునిసిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటి పన్నులు లేదా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు మరియు విక్రయ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఏవైనా ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా ఏవైనా ఇతర బకాయిలు విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు భరించవలెను. 8) విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు అమ్మకానికి సంబంధించి అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాతి పనిదినాలలోపు (ఇప్పటికే చెల్లించిన 10% ఇఎండీ మొత్తం సర్దుబాటు చేసిన తరువాత) తుది బిడ్ మొత్తంలో 25% చెల్లించవలసి ఉంటుంది. విఫలమైన యెడల ధరావత్తు సొమ్ము డిపాజిట్ కోల్పోవల్సి ఉంటుంది. 9) అమ్మకపు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారుకు అమ్మకం యొక్క ధృవీకరణను తెలియజేసిన 15 రోజులలోపు లేదా అధీకృత అధికారి రాతపూర్వకంగా మరియు పూర్తిగా వారి అభీష్టానుసారం అంగీకరించిన, పొడిగించిన వ్యవధిలోగా చెల్లించవలెను. 10) అధీకృత అధికారి తన అభీష్టానుసారం ముందస్తు నోటీసు లేకుండా అమ్మకపు నోటీసు యొక్క ఏవైనా నిబంధనలు మరియు షరతులను మార్చడానికి తన హక్కును కలిగి ఉంటారు. 11) ఒకవేళ రుణగ్రహీత / సహ-రుణగ్రహీత అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ వెచ్చించిన ఖర్చులతో పాటు మొత్తం బకాయిలను పైన పేర్కొన్న వేలం తేదీకి చెల్లించినట్లయితే ఆస్తి విక్రయించబడదు మరియు ఎం/ఎస్. ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌పై ఎటువంటి బాధ్యత / దావా లేకుండా ఉద్దేశిత బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు వారికి తిరిగి ఇవ్వబడతాయి. 12) హామీగా పెట్టిన ఆస్తిని విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది. 13) ఏ కారణం చేతనైనా పైన పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం వేలం జరగనట్లయితే సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయం జరిపించి సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను అమలు చేయవచ్చునని గమనించవలసిందిగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఈ నోటీసు తేదీ నుండి పైన పేర్కొన్న రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ మరియు ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తం బకాయిలను పూర్తి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ సర్ఫేసి చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధన 8(6)&9 కింద రుణగ్రహీత/హామీదారు/తనఖాదారుకి చట్టబద్ధ 15 రోజుల నోటీసు జారీ చేయడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తి విక్రయించబడుతుంది. 15 రోజుల వ్యవధిలో ఆస్తి నుండి వార్షి చేయబడని వారి సామాన్లు/వస్తువులను తొలగించవలసిందిగా రుణగ్రహీతలను అభ్యర్థించడమైనది. లేకుంటే అది పూర్తిగా వారి బాధ్యత మరియు ఖర్చుపై ఆస్తి నుండి తొలగించబడును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 22-మార్చి-2024 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

- జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-భీమవరం: సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రచురితమయ్యే, ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురు వారం ఒక ప్రకటనలో

తెలిపారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్) ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు, వారి తరఫున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్ణీత నమూనాలో ప్రకటన ప్రసారం చేయుటకు 3 రోజులు ముందుగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ప్లే లు, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్‌లు వస్తాయని, సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు, వికీపీడియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో హెచ్చరించారు.

అందుబాటులో పంచకర్మ చికిత్స

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలలో పంచకర్మ చికిత్స అందుబాటులో ఉందని వైద్యు రాలు డాక్టర్ కస్తూరి శిరీష గురువారం తెలిపారు. విజయ వాడ నుంచి బదిలీపై శిరీష ఉంగుటూరు ఆయుర్వేద ఆసు పత్రికి వచ్చారు. ఈ సందర్భంగా

ఆమె మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో అన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదం ద్వారా చికిత్స అందజేస్తామన్నారు. ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామని శిరీష అన్నారు.

లక్ష్మణ మాష్టారు సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర - లింగపాలెం : ఉపాధ్యాయునిగా, ఉపాధ్యాయ సంఘ నాయకునిగా పనిచేస్తూ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన పి.లక్ష్మణుడు సంస్మరణ సభ లింగపాలెం విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సభలో మండల విద్యాశాఖా

ధికారులు రామారావు, రవీంద్ర, ఉపాధ్యాయ సంఘ నాయకులు చలపతి, కుటుంబరావు, నాగేశ్వరరావు, సతీష్, నగరం శ్రీను తదితరులతో పాటు మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు మాష్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. లక్ష్మణుడు సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు కంటతడి పెట్టారు. ఉపాధ్యాయు నిగా, ఉపాధ్యాయ సంఘ నాయకునిగా, సమాజ సేవకునిగా ఈయన కృషి ఆదర్శనీయమని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

నాయకులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - లింగపాలెం : ఎన్నికల నిబంధనలను పాటించాలని కోరుతూ లింగపాలెం తహశీ ల్దార్ కార్యాలయంలో పార్టీల నాయకులకు సమీక్ష నిర్వ హించారు. సభలు, సమా వేశాలు, ప్రచారాలు చేసే వారంతా ఎన్నికల అధికా రుల అనుమతి తీసుకోవా లని తహశీల్దార్ పి.ఎస్.వి. ప్రసాద్, ఎంపిడిఓ రాంబాబు తెలిపారు. అనుమతులు లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు

పెట్టవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే పార్టీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీల నాయకులు అధికారుల సూచనలు పాటిస్తూ ప్రశాతంగా ఎన్నికలు జరిగేందుకు సహక రించాలని కోరారు. సమావేశంలో ధర్మాజీగూడెం ఎస్ఐ చెన్నారావు పాల్గొన్నారు. సమావేశానికి ప్రధాన పార్టీల మండల అధ్యక్షులు హాజరయ్యారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి

విశాలాంధ్ర-భీమవరం: పట్టణంలో రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించడానికి వ్యాపార, వాణిజ్య సంస్థలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల అన్నారు. ట్రాఫిక్ నియం త్రణపై గురువారం వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 8

గంటలనుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వర్తక, వాణిజ్య వస్తువులు చేరవేసే వాహనాలకు పట్టణంలోకి ప్రవేశించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఆంక్షలను ప్రతి ఒక్కరూ సహకరించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎసిపి గౌరు, ట్రాఫిక్ సిఐ జి.దాసు, ఛాంబర్స్ ప్రతినిధులు కాగిత వెంకటరమణ, పులఖండం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: దివ్యాంగుల వైకల్యాన్ని ఎత్తి చూపుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఏపి దివ్యాంగుల జెఏసీ అధ్యక్షులు దిడ్ల సురేష్ డిమాండ్ చేశారు. గురువారం భీమవరంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగుడ్ని వికలాంగుడు అనే పదం వాడకూడదు అని తెలియని మీరు ఇన్నాళ్లు మంత్రి పదవిలో

కొనసాగారంటే ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుం దన్నారు. 24 గంటల్లో ఈ మాటలు వెనక్కి తీసుకోకుంటే రాష్ట్రంలో ఉన్న దివ్యాంగులు అంతా కలిసి నిరసనలు, ర్యాలీలు చేపడతామని ఆయన హెచ్చరించారు. మీ దుర్మార్గపు పాలనలో కొంతమంది దివ్యాంగులకు పెన్షన్ తొలగించినా వారు మనోధైర్యంతో తమ కాళ్లపై నిలబడి జీవనం సాగిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో వేంద్ర లక్ష్మణ్, మణికుమారి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి ఇంట విషాదం

తక్షణమే అండగా నిలిచిన చింతమనేని ప్రభాకర్

విశాలాంధ్ర-దెందులూరు: తెల్లారితే మనవరాలి పెళ్లి పెట్టుకుని సంతోషంగా ఉన్న ఓ వృద్ధురాలి ఇంట జరిగిన అగ్ని ప్రమాదం ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. దెందులూరు మండలం సీతంపేట పంచాయితీ సింగవరంకు చెందిన నారాయణపురం రమణమ్మ అనే వృద్ధురాలి ఇంటిలో బుధవారం రాత్రి వంట గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తెల్లారితే జరగనున్న తన మనవరాలి పెళ్లి కోసం దాచిన డబ్బు, పెళ్లి బట్టలు,ఇంట్లోని నిత్యావసర వస్తువులు మొత్తం అగ్నికి ఆహుతి అయ్యాయి.ఈ విషాద ఘటన సమాచారం అందుకున్న దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బాధితులను పరామర్శించి వారికి అండగా నిలిచారు. తక్షణ సాయం కింద బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయంతో పాటు పలు గృహ అవసర సామాగ్రిని అందచేశారు. అనంతరం నూతన వధువును ఆశీర్వదిస్తూ పెళ్లి కానుకను అందచేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు చింతమనేనికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చలమలశెట్టి లక్ష్మి కుమార్(రమణయ్య), క్లస్టర్ ఇంచార్జ్ పరసా వెంకట రావు, మాజీ సొసైటీ అధ్యక్షులు పర్వతనేని రామకృష్ణ, గ్రామ పార్టీ సెక్రటరీ బాలిన హరికృష్ణ, మురిపాక శ్రీనివాస్, చల్లారి మద్ది రామయ్య, సరిగే నాగబాబు, షేక్ బాజి, వెలివెల శివ, లావేటి రమణ, బూర్ల రాము సహా పలువురు తెదేపా నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర-కాళ్ళ : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని ఎస్ఐ వీరభద్రరావు విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కాళ్ళ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో ఎస్ఐ ఎస్.వి భద్రరావు స్పెషల్ ఫోర్స్, పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి పెద్ద వంతెన వద్ద గణపతి రావు, ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీలు చేశారు. అధికమైన డబ్బు, వాహనాల్లో రవాణా చేయకూడదని వాహనదారులకు తెలియజేశారు.

ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్న గ్రంధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : వైఎస్ఆర్సిపి భీమవరం నియోజవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, శుక్రవారం నుండి ఎన్నికల ప్రచారం చేయనున్నారు.ముందుగా ఉదయం ఏడు గంటలకి మావుళ్ళమ్మ గుడి వద్ద నుండి 23వ వార్డులో ప్రచారం చేయనున్నారు.ఈ ప్రచారానికి,పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఆయన పిలుపునిచ్చారు.

రూ.50 వేలకు మించి నగదు ఉంటే సీజ్

విశాలాంధ్ర - పెంటపాడు: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రయాణ సమయంలో రూ.50 వేల కంటే ఎక్కువ నగదు ఉంటే సీజ్ చేస్తామని ఫ్లయింగ్ స్క్వాడ్ చీఫ్ డి. రాజేంద్ర కుమార్ తెలిపారు. గురువారం పెంటపాడు ఎస్ టి వి ఇ ఎన్ పాఠశాల దగ్గరలో ఫ్లయింగ్ స్క్వాడ్ చీఫ్ డి. రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఎ ఎస్ ఐ రమేష్, పోలీస్ కానిస్టేబుళ్లు నవీన్, గోపి, మోహన్ రావు వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్క్వాడ్ చీఫ్ రాజేంద్ర మాట్లాడుతూ ఆధారం లేని నగదు రూ.50వేల కంటే ఎక్కువ ఉంటే ఆ నగదును సీజ్ చేస్తామని, తగిన ఆధారం చూపించి తీసుకోవచ్చని తెలిపారు.

పెద్దింటి అమ్మవారికి బోనాల సమర్పణ

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కుటుంబాల సమేతంగా కైకలూరు మండలం శృంగవరప్పాడు లోని శ్రీ కోదండ రామాలయం నుంచి శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారికి సమర్పించు బోనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకుని బోనాలోత్సవం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ శ్రీ పెద్దింట్లమ్మ ఆశీస్సులతో బోనాల ఉత్సవం విజయవంతంగా సాగి పెద్దింట్లమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పింస్తున్నామని లంక గ్రామాల ఇలవేల్పు శ్రీ పెద్దింట్లమ్మ అనుగ్రహం కొల్లేటి గ్రామాల మీద ఉండాలని అన్నారు. వీరితో పాటు గ్రామ సర్పంచ్ ఘంటసాల భాగ్యలక్ష్మి జగన్నాథం,ఎంపీటీసీ ఘంటసాల నాగమణి రామారావు, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు, ముంగర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

జెవిఆర్ మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-మొగల్తూరు: మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ జక్కంశెట్టి వెంకటేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. గురువారం కాళీపట్నంలో వెంకటేశ్వరరావు నివాసంలో ఆయన భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, పార్టీ జెండా కప్పి నివాళలర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ జక్కంశెట్టి వెంకటేశ్వరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. జేవిఆర్ పార్టీ కి పెద్ద దిక్కుగా ఉండేవారన్నారు. గత పది ఏళ్లుగా తన రాజకీయ ప్రయాణంలో వారి సూచనలతో ఎంతో నేర్చుకున్నానని మాధవ నాయుడు అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఆయన వెంట అంద్రాజు రామన్న, కవురు ఆదినారాయణ, కొట్టు పండు, చాగంటి ఆనంద్, కొల్లటి హరికృష్ణ, గుబ్బల మహేష్, కవురు రంగ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారు.

అభివృద్ధి లేని వైసీపీ పాలనకు స్వస్తి

విశాలాంధ్ర-పెదవేగి: అభివృద్ధి లేకపోవటం వల్ల రాష్ట్రం అధోగతి పాలయ్యిందని, దెందులూరు నియోజకవర్గంలో సైతం జరుగుతున్న అక్రమాలు, అవినీతిని చూసి సహించలేక తామంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి చింతమనేని ప్రభాకర్ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలుగుదేశం పార్టీలో చేరినట్లు పెదవేగి మండలం చక్రాయగూడెం పంచాయతీ సీతా రామపురం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్థులు తెలిపారు. దుగ్గిరాలలోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సీతారామ పురం గ్రామానికి చెందిన మర్రి వాసు, మర్రి మల్లిఖార్జునరావు, మొడెడ్ల రాంబాబు, మోడెడ్ల ప్రదీప్, మిడతాని సాయి కుమార్, దాసరి శివ, మాచవరపు చంద్ర శేఖర్ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధ, కార్యదర్శి మాదు రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెల సుధాకర్, సీనియర్ నాయకులు దొరరాజు శ్రీనివాస రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దింటి అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి : కామినేని

విశాలాంధ్ర - కైకలూరు : మండలంలో వేంచేసి ఉన్న కొల్లేటికోట శ్రీ పెద్దింట్లమ్మ వారి జాతర మహోత్సవంలో భాగంగా శ్రీ జల దుర్గ సమేత గోకర్ణేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపనా చౌదరి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పందిరిపల్లిగూడెంలో అమ్మవారి ప్రభలకు కొబ్బరికాయ కొట్టి ఉత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీ పెద్దింట్లమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ పెద్దింట్ల అమ్మవారి ఆశీస్సులు కొల్లేరు ప్రజలకు, నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వడ్డీ సాధికార సమితి కన్వీనర్ బలే ఏసు రాజు, గ్రామ సర్పంచ్ బలే సముద్రుడు, వీరమల్లు నరసింహారావు, నాయకులు బికే ఎం నాని, త్రినాధరాజు, పూల రామచంద్రరావు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జగన్నాధపురం వద్ద సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర-పోడూరు: ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున మండలంలో జరుపుతున్న సామాజిక తనిఖీలలో భాగంగా నిడదవోలు - నరసాపురం ఆర్ అండ్ బి రోడ్డులో పోడూరు, పెనుమంట్ర మండలాల సరిహద్దు అయిన జగన్నాధపురం వంతెన వద్ద పోలీస్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది గురువారం సామాజిక తనిఖీలు జరిపారు. అటు ఇటు వెళ్ళే వాహనాలను క్షుణంగా పరిశీలిం చారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, ఎంపీడీవో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సునీల్ కుమార్ పోలీస్ సిబ్బంది ఈ తనిఖీలలో పాల్గొన్నారు.

భూమి హక్కు కల్పించాలి

విశాలాంధ్ర - నిడమర్రు: భూములకు హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని నిడమర్రు మండల సిపిఎం కన్వీనర్ నారపల్లి రమణారావు అన్నారు. గురువారం నిడమర్రు మండలం పత్తేపురంలో సిపిఎం బృందం పర్యటించింది. నివాస భూముల హక్కులు కోల్పోయిన వారిని పరామర్శించి ఆ భూములను పరిశీలించారు. నివాస భూములు హక్కులు సాధించేవరకు. బాధితులందరికీ సిపిఎం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే నిడమర్రు తహసిల్దార్ కార్యాలయం గణపవరం సబ్ రిజిస్టర్ వారికి వినతి పత్రాల ద్వారా బాధితులకు న్యాయం చేయాలని కోరామని అన్నారు. న్యాయం జరగని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కానూరు రాజు, చిలూపురి వరలక్ష్మి, పెనుమచ్చ సత్యనారాయణ, వేగేసిన తాతరాజు, నడింపల్లి రామకృష్ణ, పేరిచర్ల వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర-కాళ్ళ : ఉండి నియోజకవర్గం నుంచి మూడోసారి ఎంఎల్ఏగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి ,ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామ రాజు (కలవపూడి శివ) ప్రజలను కోరారు. మాజీ ఎంఎల్ఏ శివరామరాజు స్వగ్రామమైన కలవపూడి గ్రామంలో భీమేశ్వర స్వామి వారిని గురువారం దర్శించుకున్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని, తన తండ్రి సుబ్బరాజు కలవపూడి గ్రామం అభివృద్ధి చెందాలని నిత్యం తపన పడే వారన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పాఠశాలలు అభివృద్ధి చేశానని, రైతులకు బిడ్డగా, మహిళలకు అన్నగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గేదల జాన్,మాజీ సర్పంచ్ ముదుండి సూర్యకాంతం మణిబాబు, వేగేశ్న బాలగణపతి వర్మ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం నియోజకవర్గానికి పూర్వ వైభవం

విశాలాంధ్ర -భీమవరం: అభివృద్ధిలో భీమవరం నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకొస్తానని మాజీ ఎమ్మెల్యే, జనసేన అసెంబ్లీ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఆయన పార్టీ శ్రేణులతో కలిసి గురువారం భీమవరం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పెద్దలను, అభిమానులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని గుర్తు చేశారు. తన హయాంలో ఆమోదం పొంది ప్రారంభించిన పనులు ఇంకా పెండింగ్ లో ఉండటం దారుణమని తనను గెలిపిస్తే అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో యువత పులపర్తిని కలిసి మద్దతు తెలిపారు. ఆయా కార్యక్రమల్లో జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవింద రావు, పిఎసి సభ్యులు కనకరాజు సూరి, నాయకులు బండి రమేష్ కుమార్, చెనమల చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాసరావు, నాయకులు మద్దుల రాము, టిడిపి మండల మాజీ అధ్యక్షులు కోళ్ల అబ్బులు, భూపతి రాజు కృష్ణ వర్మ, గంట త్రిమూర్తులు, మద్దుల రాము, సతీష్, గూడూరు సుబ్బారావు, పృధ్వి శంకర్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ వర్మ, నియోజవర్గం ఇంచార్జ్ కాగిత సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌ను సాకారం చేసుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థులు సానుకూల దృక్పథంతో భవిష్యత్తును సాకారం చేసుకోవాలని సెట్వెల్ సిఇఒ మహమ్మద్ హెచ్ మెహరాజ్, ప్రముఖ మానసిక శాస్త్ర నిపుణులు ఎ.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి అనే అంశంపై గురువారం ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమలోని సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టాలని, తమలోని శక్తి సామర్థ్యాలను మదింపు చేసుకుంటూ భవిష్యత్తుకు సోపానాలు నిర్మించుకోవాలన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అతిథులను కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యువజన సర్వీసులు శాఖ ప్రతినిధులు పి.వి.ఎన్. సత్యనారాయణ, జాన్ కెన్నెడీ, అధ్యాపకులు డాక్టర్ అరవింద స్వామి, డాక్టర్ ఎస్.డి.వి. సత్యనారాయణ, డి.వి.వి.సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా వెంకన్న

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పంతగాని వెంకన్నను వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమిం చింది. పట్టణానికి చెందిన పంతగాని వెంకన్న లయన్స్ క్లబ్ ద్వారా పలు సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా, జోన్ చైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం లయన్స్ క్లబ్ జిల్లా యువజన విభాగానికి డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. ఏజెన్సీ మెట్ట ప్రాంతాల్లో సుపరిచితు లైన పంతగాని వెంకన్నకు ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యవర్గంలో కార్యదర్శిగా అవకాశం వచ్చినందుకు పలువురు పార్టీ నాయకులు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పంతగాని వెంకన్న మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మతవాద పార్టీలను ఓడించండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని మతవాద పార్టీలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ సహాయ కార్యదర్శి పోటు రంగారావు, జాతీయ నాయకులు కెచ్చల రంగారెడ్డి పిలుపునిచ్చారు. వేలేరుపాడులోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం విభిన్న జాతులు, మతాలకు నిలయమని, పరమత సహనం ఈ దేశ తరతరాల జీవన విధానమని దానిని ధ్వంసం చేస్తూ, బిజెపి మతోన్మాద రాజ్య స్థాపనకు పూనుకున్నదని విమర్శించారు.మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పరిపాలనలో ఎవరికీ ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడబీకిందన్నారు. కొత్త పరిశ్రమలను స్థాపించకపోగా కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులు అదానీ, అంబానీలకు తెగనమ్మారని, పెట్రోలు ధరలు పెంచడం, జీఎస్టీ ద్వారా చిన్న చితక పరిశ్రమలను ధ్వంసం చేశారని అగ్రహం వ్యక్తం చేశారు.

న్యూ డెమోక్రసీకి మద్దతు : పోలవరం నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అభ్యర్థికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) మద్దతిస్తుందని తెలియజేశారు. పోలవరం సమస్యలపై నిరంతర పోరాటం చేసి నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎస్కే గౌస్, కెచ్చల కల్పన, జిల్లా నాయకులు బాసిన సత్యనారాయణ, ఎస్. రామారావు, జీ. ముత్యాలరావు, డివిజన్ నాయకులు కే.వీరస్వామి, కే.ముత్యాలరావు, సోయం చంద్రావు, కే కల్లయ్య, యం.మల్లేష్, కే రత్తమ్మ, తిరుమలాపురం సర్పంచ్ సోడా విజయ, పిఒడబ్ల్యు నాయకురాలు ఎస్కేమున్ని తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ఏలూరు: టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఏలూరు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పిలుపునిచ్చారు. నగరంలోని తెదేపా బడేటి చంటి క్యాంప్ కార్యాలయంలో నగర కార్పొరేటర్లు వైఎస్ఆర్సిపి పార్టీని వీడి అధిక సంఖ్యలో టిడిపిలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆగడాలను అరికట్టి రానున్న రోజుల్లో టిడిపి,జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, సైకో పాలనను అంతం చేసి ప్రజలు ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పెరుమాళ్ళ శశికళ నగేష్ మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్సిపిలో చేరి తప్పు చేశానని తిరిగి టిడిపిలోకి చేరటం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఆనందంతో ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి బలపరుస్తున్నారన్నారు. నగరంలోని 1,2 డివిజన్ లోని వాలంటీర్లు బడేటి చంటి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. పిల్లల భవిష్యత్తు కూటమి అభ్యర్థుల విజయాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. దుర్మార్గపు పాలనను అంతం చేసే విధంగా టిడిపి, బిజెపి, జనసేన, కూటమి విజయం కోసం పోరాడతామన్నారు.

ఏలూరు ఎంపీ అభ్యర్థిగా గౌడ కులస్తులకే కేటాయించాలి

విశాలాంధ్ర-మండవల్లి: తెలుగుదేశం పార్టీ తరపున ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు గౌడ సామాజిక వర్గానికి చెందిన వారినే ప్రకటించాలని రాష్ట్ర గౌడ సంఘ కార్యదర్శి పరసా ఏడుకొండలు, కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు పొలగాని నాగరాజులు కోరారు. గురువారం మండవల్లి మండలం లోకుమూడి దత్త ఆశ్రమం నందు కైకలూరు నియోజకవర్గం గౌడ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏలూరు ఎంపీ అభ్యర్థిగా వెలివెల సత్యనారాయణ గౌడ్ ను ప్రకటించాలన్నారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో గౌడ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు 2 లక్షల 70 వేలు ఉన్నాయని, కైకలూరు నియోజకవర్గ పరిధిలో 29 వేల ఓట్లు కలిగివున్నట్లు వివరించారు. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా వెలివెలసత్యనారాయణ గౌడ్ ను ప్రకటిస్తే మా సత్తా చాటుతామని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బొల్లా శ్యామల రాజ్ గౌడ్, కట్టా నాగరాజు, దాసరి శ్రీనివాసరావు, ఈడే వెంకట్రావ్, వీరంకి సత్యనారాయణ, పోలగాని మహాలక్ష్మణుడు, సింహాద్రి కేదార్ తదితరులు పాల్గొన్నారు.

చేపల చెరువులో విష ప్రయోగంపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-మొగల్తూరు: మండలంలోని మొగల్తూరు ఇంజేటి వారి పాలెం గ్రామానికి చెందిన ఆక్వారైతు ఇంజేటి దానంకు చెందిన 80 సెంట్లు పండుగప్ప చేపల చెరువులో పాత గొడవల నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులు విష ప్రయోగం చేశారని బాధిత రైతు ఆరోపించారు. ఉదయం చెరువు వద్దకు వెళ్లేసరికి చేపలు చనిపోయి ఉన్నాయని వెంటనే నీటిని టెస్టింగ్ కి పంపానని విష ప్రయోగం జరిగినట్లు తెలిసిందన్నారు. మొగల్తూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై తనకు అనుమానం ఉందని సదరు వ్యక్తులపై మొగల్తూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన గురువారం చెప్పారు. సుమారు.5 లక్షల వరకు నష్టం జరిగిందని, అధికారులు తనకు న్యాయం చేయాలని రైతు దానం కోరారు.

పవన్ కళ్యాణ్ తర్వాత జనసైనికులు నన్నే అభిమానిస్తారు : ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

విశాలాంధ్ర -భీమవరం టౌన్:జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తర్వాత జనసైనికులు తననే అభిమానిస్తారని ఇందులో ఎటువంటి సందేహం లేదని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 25వ వార్డుకు చెందిన సుమారు వందమంది జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు గురువారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014లో తన గెలుపుకు కృషి చేసిన యువత 2019లో పవన్ కళ్యాణ్ నేరుగా భీమవరం నుండి పోటీ చేయడంతో పాటుగా ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉన్న నేపథ్యంలో అప్పటి వరకు తన వెంట ఉన్న యువత పవన్ కళ్యాణ్ కు మద్దతుగా నిలిచారని అన్నారు. జన సైనికులకు తనమీద ఎటువంటి ద్వేషం లేదని, తన మీద వారికున్న ప్రేమ, అభిమానం అలానే ఉందన్నారు. వచ్చే నెలలో జరగబోయే ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ఇక్కడి నుండి పోటీ చేయడం లేదని, అందుకే తిరిగి యువత తనపై ప్రేమ అభిమానాన్ని చాటుకుని సొంత గూటికి వస్తున్నారని ఈ సందర్భంగా వారిని స్వాగతిస్తున్నానన్నారు. ఇటీవల భీమవరం వచ్చిన పవన్ కళ్యాణ్ ఆ పార్టీ నాయకులతో మాట్లాడుతూ గ్రంధి శ్రీనివాస్ పై తనకు ఎటువంటి ద్వేషం లేదని ప్రకటించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లుగా చూస్తే భీమవరం నియోజకవర్గాన్ని ఏ స్థాయిలో అభివృద్ధి చేశానో ప్రజలందరికీ తెలుసునని అందుకే పవన్ కళ్యాణ్ భీమవరం నియోజకవర్గాన్ని తిరిగి తనకు వదిలిపెట్టి వేరే నియోజకవర్గం లో పోటీ చేస్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న కొంతమంది జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లి తనను తిట్టించారు తప్ప, తనపై పవన్ కళ్యాణ్ కు ఎటువంటి కోపం లేదన్నారు. జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి రావాలని నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జల్ల రాంబాబు, పతివాడ రాజేంద్ర, పోతుల చక్రి, తోట బాలాజీ, విజ్జురోతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికను వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర - కలిదిండి: మైనర్ బాలికను వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రియ కుమార్ గురువారం తెలిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన వ్యక్తి ప్రేమ పేరుతో వేధిస్తున్నారని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఓటు వేయడం దేశభక్తిలో ఒక భాగం

విశాలాంధ్ర-భీమవరం: ఓటు వెయ్యడం దేశభక్తిలో ఒక భాగమని జిల్లా స్వీప్ నోడల్ అధికారి జి.సి.హెచ్. ప్రభాకర్ అన్నారు. గురువారం భీమవరం ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో ఓటర్ల అవగాహనా కార్యక్రమమును జిల్లా స్వీప్ నోడల్ అధికారి జి.సి.హెచ్. ప్రభాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు విలువ, ప్రజాస్వామ్య బద్ధంగా ఎలా ఓటు వేయాలో వివరించారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయడ మనేది మన కనీస బాధ్యత అని, ఓటు హక్కు వినియోగించుకునే అవసరాన్ని క్షుణంగా ఆయన వివరించారు. ఓటును పవిత్రంగా వేసినప్పుడే ప్రజాస్వామ్యానికి మార్గ దర్శకమని, ఓటును వేసే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించి సమర్థవంతమైన నాయకత్వానికి ఓటు వేయాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి జి.సి.హెచ్. ప్రభాకర్ కోరారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంటు డా.మాధవి కళ్యాణి, నెహ్రూ యువజన కేంద్ర కన్వీనరు కుసుమ, వైద్యాధి కారులు,నర్సులు, హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్లు, వారి బంధువులకు, తదితరులు పాల్గొన్నారు.

నాయకర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం

విశాలాంధ్ర-నరసాపురం: ఉమ్మడి అభ్యర్థిని నాయకర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని బిజెపి, టిడిపి ఇన్చార్జిలు పివిఆర్ , పొత్తూరి రామరాజు అన్నారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో బీజేపీ, టీడీపీ, జనసేన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన ,టిడిపి, బిజెపిల ఉమ్మడి అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. మూడు పార్టీ ఇన్చార్జ్ లను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. గత ప్రభుత్వం చేసిన సమస్యలపై పలువురు వ్యక్తులు సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, గంటా కృష్ణ, మేకల సతీష్,శిరిగినీడి రాజ్యలక్ష్మి,గుబ్బల నాగరాజు,చినిమిల్లి సత్యనారాయణ, జక్కం శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య నాయకులు దూరం

సమన్వయ కమిటీ సమావేశానికి కాపు ముఖ్య నాయకులు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు దూరంగా ఉన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నాయకులందరూ పనిచేస్తారు లేదో తెలియాల్సి ఉంది.

నిరంకుశ పాలన అంతం

విశాలాంధ్ర - దేవరపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచక అవినీతి నిరంకుశ పాలన అంతమొందించడానికి తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీ నేతలు కార్యకర్తలు సమిష్టిగా పార్టీ విజయానికి కృషిచేయాలని గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్ది పాటి వెంకటరాజు జనసేన నియోజకవర్గ కన్వీనర్ డి సువర్ణ రాజులు పేర్కొన్నారు దేవరపల్లి మండలంలో యాదవోలు చిన్నాయగూడెం సంగాయగూడెం ఎర్నగూడెం మీదుగా సూర్యనారాయణపురం గురువారం రెండో రోజు చేరుకుంది ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పరిపాలన ఇవ్వటానికి తెలుగుదేశం, బీజేపీ జనసేన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. గోపాలపురం నియోజకవర్గం జనసేన కన్వీనర్ డి సువర్ణ రాజు మాట్లాడుతూ తమ పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ చేసిన త్యాగఫలమే ఈ కూటమి ఏర్పడటానికి కారణమైందని అన్నారు. ఇదే విధంగా చిన్నాయగూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ గడ మురళి అజిత్ కుమార్ పిన్నమనేని మధుమోహన్ పెన్నమనేని సత్యనారాయణ చిలకా రాజేష్ యద్దనపూడి రవీంద్ర ధోనిల్లి గంగాధర్ పిన్నమనేని శ్రీనివాస్ పరిమి గంగాధర్ ఆచంట చిన్న శేషారావు స్వాగతం పలికారు. సంగాయిగూడెం గ్రామంలో కరుటూరి శ్రీనివాస్ ఆచంట సత్యనారాయణ ఉలవలపూడి రామారావు గద్దె శేఖర్ కరటూరి శరత్ బాబు జనసేన బిజెప టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమాల్లో దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆండ్రు అనిల్ టిడిపి నాయకులు గన్నమని హరికృష్ణ ఉప్పులూరి రామారావు పెన్మస సుబ్బరాజు కంటిపూడి సుబ్బారావ గోపాలపురం మండల టిడిపి అధ్యక్షుడు రంగల సత్యనారాయణ బిజెపి జనసేన టిడిపి నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అన్ని గ్రామాలలో పాదయాత్రకు అపూర్వ స్వాగతం లభించింది

జాంపేట చేపల మార్కెట్ మాకే

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం :

జాంపేట చేపల మార్కెట్‌లో విక్ర యాలు జరపడం, చేపలు కోసే హక్కు మత్స్యకారులమైన తమకే ఉందని, కోటేశ్వరరావు, రమేష్ మత్స్యకారులు కాదని, వేరే సామాజిక వర్గానికి చెందిన వారని జాంపేట చేపల మార్కెట్ సొసైటీ కమిటీ సభ్యులు తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ జాంపేట చేపల మార్కెట్ కమిటీ గౌరవాధ్యక్షుడు వెలమ లక్ష్మణరావు వల్ల తమకు న్యాయం జరి గిందని కృతజ్ఞతలు తెలిపారు.లక్మణరావు,వెలమ లక్ష్మి తమకు అండగా నిలిచా రని చేపల మార్కెట్‌లో ఖానాలు లాటరీ పద్ధతిలో అధికారులు తమకు కేటాయించేలా చేశారని వారు చెప్పారు.తాము దళారులం కాదని వ్యాపారులమని వారు స్పష్టం చేశారు. కోటేశ్వరరావు, రమేష్ వేరే సామాజిక వర్గానికి చెందిన వారని, కోటేశ్వరరావు దుకాణం అమ్ముకున్నాడని తెలిపారు.మత్స్యకారులమైన తాము వేటకు వెళతామని చేపలు పట్టితెచ్చి మార్కెట్‌లో విక్రయిస్తామని కొందరు మత్స్యకారులు చెప్పారు. కోటేశ్వరరావు,రమేష తమ సంఘం గౌరవాధ్యక్షుడు వెలమ లక్ష్మణరావు గురించి అసత్య ఆరోపణలు చేశారని వారు ఖండించారు.వెలమ లక్ష్మి మాట్లాడుతూ గోదావరి బెస్తా మహిళా సహకార సంఘం, గోదావరి బెస్తా శాండ్, క్వారీ బోట్స్ మెన్ ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీ, గోదావరి మాత శాండ్ క్వారీ మహిళా మత్స్య సహకార సంఘం తరుపున తమ సభ్యులంతా జాంపేట చేపల మార్కెట్‌లో వ్యాపారం చేస్తుంటారని వివరించారు.తమ వ్యాపారాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కోరారు.సమావేశంలో మూడు సంఘాలకు చెందిన మత్స్యకార నాయకులు కంచి ప్రభాకరరావు,వెలమ లక్ష్మి,లోవి మరిడియ్య,సామల సత్యనారాయణ,మోర్ సంతోష్ మధురబోయిన నాగమణి,గొల్ల అచ్చియమ్మ,గొల్ల శాంతి,వల్లె పైడితల్లి,వద్దె ధనలక్ష్మి,లోవి కాళీ,వెలమ కృష్ణంరాజు,వెలమ నాగ సత్య లత,నీలా నీలవేణి, వరలక్ష్మి,కంచి హరీష్,కంచి మురళీ,లోవి రామకృష్ణ,లోవి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ముప్పిడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి వెంకటేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజక వర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నల గడ్డ సుబ్బరాయ చౌదరి కంటమణి రామకృష్ణా కోరారు. మండలంలోని వేములూరు గ్రామంలో టీడీపీ కార్యకర్తలతో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ, జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావును, ద్విసభ్య సభ్యులు జొన్నల గడ్డ సుబ్బరాయ చౌదరి, కంతమని రామకృష్ణ , జనసేన, బీజేపీ ఇన్చార్జిలను పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత, నియోజకవర్గం టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ మరపట్ల కళాధర చక్రవర్తి మాట్లాడుతూ టీడీపీనకు కంచుకోటైన కొవ్వూరులో ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వర రావుని మరోసారి మన సత్తాను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

25 నుంచి బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్ మా అన్నయ్య

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : అనూహ్యమైన కథతో రానున్న' మా అన్నయ్య' మార్చి 25న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30గంటలకు, మీజి తెలుగులో ప్రసారం కానున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మా అన్నయ్య సీరియల్ కథ గంగాధర్ జీవితం చుట్టూ తిరుగుతుందన్నారు. ప్రముఖ నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనిపించనున్నారని, రాధమ్మ కూతురులో అరవింద్ పాత్రను పోషించడం ద్వారా విజయవంతంగా తన స్టార్ పవర్ ని స్థాపించుకున్నారన్నారు. ఈ షో గ్రాండ్ లాంచ్, దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్- అనురాధగూడూరు మాట్లాడుతూ, జీ తెలుగు ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో మరొక విలక్షణమైన కథను తీసుకురావడం మాకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే కథాంశం, ప్రతిభావంతులైన నటీనటులతో రూపొందుతున్న ఈ కథ మన హృదయానికి చాలా దగ్గరగా ఉంటుంది, అంతే కాకుండా, తెలుగు బుల్లితెరపై తొలిసారిగా ఒక కథానాయకుడి కోణం నుంచి చూడబోతున్న మాఅన్నయ్య ప్రేక్షకులను తప్పక అలరిస్తుందన్నారు. ప్రధాన పాత్ర పోషిస్తున్న గోకుల్ మీనన్ మాట్లాడుతూ.. 'జీ తెలుగులో నేను నటిస్తున్న రెండోసీరియల్ ఇది మా అన్నయ్య కథ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థమైత్రీ మూవీమేకర్స్ రూపొందిస్తున్న ఈ సీరియల్ లో నటించడం చాలా ఆనందంగా ఉందనీ, భావోద్వేగాలతోకూడిన ఇలాంటి లోతైన పాత్రను పోషించడాన్ని గౌరవంగా భావిస్తున్నాను' అన్నారు.మా అన్నయ్య ఈ సీరియల్ ప్రారంభం సందర్భంగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ వెండితెరపైనే కాకుండా బుల్లితెర ప్రేక్షకులకూ వినోదం పంచడంలో భాగమవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆకట్టుకునే సీరియల్స్ కార్యక్రమాలతో విజయవంతంగా కొనసాగుతున్న జి తెలుగు మా పరిధిని విస్తరించేందుకు ఒక అద్భుతమైన వేదికను అందిస్తోందన్నారు.

భరత్‌రామ్ విజయం తథ్యం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఇంకా ఇప్పటివరకు అభ్యర్థులను ఎంపిక చేయ లేకపోయాయని, ఎక్కడ ఏ పార్టీకి ఓటేయాలని ప్రచారం చేసుకోవాలో తెలియని గందరగోళ పరిస్థితుల్లో ఆ మూడు పార్టీల కూటమి ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కదలి వెంకటేశ్వరరావు ఎద్దేవా చేసారు. సిఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు మళ్లీ ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయా... వైసిపికి ఓటేసి గెలిపిద్దామనే నిర్ణ యంతో ఎదురు చూస్తున్నారన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్గాని భరత్‌రామ్‌ను ఎదు ర్కొవాలంటే మరొక భరత్ రామ్ పుట్టాలని, టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు ఆయనకు ఏ మాత్రం సరిపోలే నాయకుడు కాదన్నారు. రాజమండ్రి నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని అందచేసి ధైర్యంగా ఓటేయమని అడిగుతున్నారన్నారు. 50 వేలకు పైగా మెజార్టీతో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీకి వెళ్లడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. 20 పథకాలను పైగా జగన్మోహన్ రెడ్డి విజయవంతంగా అమలు చేసి రాష్ట్రలకు డిబిటీ ద్వారా వారి ఖాతాలకే నగదు బదిలీ చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేలా సహకరించారని తెలిపారు.నగరంలో సిఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో 25 వేల పట్టాలిచ్చినపుడే టీడీపీ చాప్టర్ క్లోజ్ అయ్యిందని, వార్ వన్‌సైడ్‌గా తేలిందన్నారు. ఆయన చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తూ బురద జల్లాలని ప్రయత్నిస్తున్న టీడీపీ నాయకుల కుట్రలను ప్రజలు గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు నందం స్వామి, గుత్తుల భాస్కర్, పీతా రామకృష్ణ, సోడదాసి సుందర్ సింగ్ పాల్గొన్నారు.

జగన్‌పాలన ముగిసినట్టే

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 40వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ సింహ నాగమణి, తెలుగు యువత కమిటీ సభ్యులు సింహ వెంకటేష్, కొల్లి నాని తదితరుల ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు తదితరులతో కలిసి డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్, అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ 'నేను ఉన్నాను, నేను విన్నాను' అని చెప్పి ఎన్నికల్లో గెలిచిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను సీఎం మోసం చేశారని, ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో సిద్ధం అంటూ రావడాన్ని సిగ్గు లేదా అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరిట ప్రజల సొమ్మును వైసీపీ నేతలు దోచుకుంటున్నారని, 2019కు ముందు ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందుందని, ఇప్పుడు పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావటం లేదని విమర్శించారు. సామాన్యుల జీవనం కష్టతరంగా మారిందన్నారు. పెరిగిన ధరలతో రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవస్థలన్ని నాశనం అయ్యాయని, ఎవరూ ప్రశాంతంగా లేరని వారు ఆరోపించారు. రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించి తిరిగి సంపద సృష్టించే సత్తా ఉన్న నేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీని ప్రజలు శాశ్వతంగా నమ్మబోరని, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనం కావడం ఖాయమన్నారు. ఇక జగన్ ఆటలు చెల్లవని వారు వ్యాఖ్యానించారు. కాగా స్థానిక ప్రజలు విన్న వించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఇక స్థానిక వైకాపా నాయకత్వం విషయానికి వస్తే మార్గాని భరత్ రామ్ తనపై గెలిచే ధైర్యం లేక మహిళలకు చీరలు పంచి ఓట్లు దండుకునే ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో 2019లోనే 28 వేలు మైనస్ వచ్చిందని ఈ సారి ఎమ్మెల్యేగా తనపై పోటీ చేస్తున్న భరత్ ను ప్రజలు ఓడించి తనకు 50 మెజార్టీ ఇవ్వనున్నారని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

సేవకుడిగా పని చేస్తా : ముప్పిడి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : రాష్ట్రంలో అరాచక పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపిన్చేందుకు పార్టీ అధిష్టానం సూచించిన విధంగా బీజేపీ, జనసేన, టీడీపీ ఉమ్మడి పోరాటం వల్ల రాష్ట్ర ప్రజలకు మేలు కలుగుతుందని కొవ్వూరు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన గురువారం నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలానికి ద్వి సభ్య కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులను కలిసేందుకు మండలానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పలుగ్రామాల్లో జనసేన టీడీపీ వర్గియులు కలిశారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఒక ఎమ్మెల్యేగా కాకా మీతో కలిసి ఒక కార్యకర్తగా పనిచేస్తానని ముప్పిడి అన్నారు. దీనిలో భాగంగానే అన్నదేవరపేటలో టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య గృహం వద్ద పార్టీ అభిమానులను కార్యకర్తలను కలుసుకున్నారు ఈ సందర్భం గా విక్రమాదిత్య మాట్లాడుతూ టీడీపీ గెలుపే ప్రధాన లక్ష్యంగా నాయకులు పనిచేయాలన్నారు. చిన్నచిన్న విభేదాలు పక్కకు పెట్టి పార్టీ విజయానికి పని చేయాలని పిలుపు నిచ్చారు. కోటారు వెంకటరావు, కోటారు జగపతి యువ నాయకులు కాకర్ల సత్యేంద్ర, తదితరులు కలిశారు. మలకపల్లి, పెద్దేవం, తిరుగుడు మెట్ట, గ్రామంలో నాయకులను కార్యకర్తలను ఆయన కలుసుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు కోడి శంకరం ఆహ్వానం మేరకు ఆయన ఇంటి వద్ద జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరై ముప్పిడికి స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరి అధికారం లోకి వచ్చి జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి లేకుండా అధోగతి పాలు చేసాడని అన్నారు. కక్ష సాధింపు చర్యలు, అక్రమ కేసులు పెట్టి ప్రజల్ని పీడించుకు తినే సైకో ముఖ్యమంత్రి భారత దేశంలోనే లేరని అన్నారు. అందరికి అందుబాటులో ఉంటానని, మూడు పార్టీల వ్యక్తులు ఒకే కుటుంబంలా పనిచెయ్యలని పిలువునిచ్చారు. తనతో పాటు కొవ్వూరు సీట్ ఆశించిన జవహర్ కూడా తనకు కావాల్సిన వ్యక్తి అని, ఆయనకు టీడీపీ అధిష్టానం మంచి భవిష్యత్‌ను ఇస్తుందని దానికి తను కూడా కృషి చేస్తానని అన్నారు. ఆనంతరం ముప్పిడి గ్రామం లోని తీగిరిపల్లి కనకరత్నం గృహానికి విచ్చేసి అక్కడున్న మహిళల ను పలకరించి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలను తెలిపారు. పెద్దేవం జనసేన నాయకుడు నామన చిన బూరయ్య అద్వర్యం లో పార్టీ కేడర్ ను పరిచయాం చేసుకుని విజయానికి కృషి చేయాలని అన్నారు.

ఘనంగా పోషణ పక్వాడ పక్షోత్సవాలు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పోషణ పక్వాడ పక్షోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రేడ్ - 1 సూపర్ వై జర్ ఉషారాణి.చిల్లకల్లు ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మి భార్గవి వారి ఆదేశాలు మేరకు గ్రేడ్- 1 సూపర్ వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా పెనుగంచిప్రోలు గ్రామం లో విద్యా, వైద్య, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బంది,గ్రామస్థులు ఆధ్వర్యంలో రక్త హీనత నివారణ మరియు బరువు తక్కువ పిల్లలు గురించి సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్థులు కి అవగాహన కల్పించడమైనది . ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ చంద్రబాబుకే సాధ్యం

విశాలాంధ్ర - కాకినాడ : ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజును అమలాపురం పార్ల మెంటు అభ్యర్థి గంటి హరీష్ బాల యోగిలకు "సైకిల్" గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరంగి పంచాయతీలో కొత్త కోరంగి, దిండి, మెయిన్ రోడ్‌ల్లో ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అప్పుల ఆంధ్రప్రదేశ్ నుండి అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌గా చంద్ర బాబుకే సాధ్యం అని తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) అన్నారు. తెలుగుదేశం పార్టీకి బిసి లే వెన్నుముక అని, ప్రతీ బిసి తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని టేకమూడి లక్ష్మణరావు అన్నారు, మహిళలుకు రక్షణ కావాలన్నా, ఆర్ధికంగా నిలబడాలన్నా చంద్రబాబు కే సాధ్యం అని పొన్నమండ రామలక్ష్మి అన్నారు. మత్స్యకారులకి 50 సంవత్సరాలకే ఫించన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది అని వాడ్రేవు వీరబాబు అన్నారు. వెంటపల్లి చంద్రమౌళి, టేకుమూడి అనంతలక్ష్మి, గాలి వీరభద్రరావు, వుంగరాల వెంకటేశ్వరరావు, చంద్రాల బుజ్జి, టేకుమూడి వీవెం సత్యన్నారాయణ, కొప్పిశెట్టి చంటి, కట్టా త్రిమూర్తులు, చంద్రాల శ్రీను, కృష్ణ, దంగేటి అవినాష్, తాతాజీ, నిమ్మకాయలమూర్తి, వెంటపల్లి ఉమామహేశ్వరి జువ్వాది సత్యవేణి, వెంటపల్లి వరలక్ష్మీ, ప్రవీణ్, దాసరి వేణుగోపాల్‌రావు, గుత్తుల మంగరాజు, మంచెం సోమరాజు, వీరన్న యాదవ్, చీకట్ల చిన్నబాబు,మురమళ్ళ శ్రీను, సలాది నాగేశ్వర రావు, సత్య, కృష్ణవేణి, జక్కుల ప్రసాద్, వడ్లమూరి సతీష్, గోవరాజు, ఉడా రామకృష్ణ, బాలరాజు పాల్గొన్నారు.

మరిడమ్మ ఆలయంలో హుండీలెక్కింపు

విశాలాంధ్ర - పెద్దాపురం : కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయానికి హుండీల ద్వారా 41 రోజులకు సుమారు రూ.1,66,797ల ఆదాయం సమకూరినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ రామ్మోహనరావు తెలిపారు. గురువారం ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, పెద్దాపురం డివిజనల్ ఇన్స్పెక్టర్ చల్లా ఉదయ్బాబు నాయుడు, కాండ్రకోట నూకాలమ్మ ఆలయ ఈఓ టీవీ సూర్యన్నారాయణల సమక్షంలో హుండీలను లెక్కించారు. ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుండీలను లెక్కించగా అమ్మవారి ఆలయానికి రూ. 1,66,797ల ఆదాయం సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, ఆసాదులు, దేవస్థానం సిబ్బంది, మహిళా భక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరిగలపల్లిలంకలో ఎన్డీఏ ప్రచారం

విశాలాంధ్ర - కరప : కరప మండలం సిరిగలపల్లి లంకలో జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జనసేన పార్టీ గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ జనసేన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పక్కా గృహాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మూడు వంటగ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇవ్వడం వంటి మంచి పథకాలు మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ని పటిష్టం చేయండి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం రూరల్ మండలం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గాల కన్వీనర్ల సమావేశం జరిగినది. ఈ సమావేశానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. ఏడు నియోజకవర్గాల్లో బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం పరచటానికి ప్రణాళిక రూపొందించటం జరిగిదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల ఒకటి తారీకు వరకు బిఎల్ఏ అన్ని మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించమన్నారు. ఈ సమావేశాలకు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం నియోజకవర్గం వంటెద్దు బాబి, ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ గెద్దం సురేష్ బాబు, రాజోలు నియోజకవర్గం కన్వీనర్ కుడుపూడి శ్రీను, అమలాపురం నియోజకవర్గం కన్వీనర్ వాకపల్లి రాంబాబు పాల్గొన్నారు.

తుఫాన్ నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్రబ్యూరో - మచిలీపట్నం : మిచౌంగ్ తుఫాన్ పంట నష్ట పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు డిమాండ్ చేశారు. గురువారం రైతులతో కలసి డిఎం, సివిల్ సప్లైకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ, వ్యవసాయం దినదిన గండం గా మారుతున్న సమయంలో పంట విత్తన రోజు నుండి చేతికి వచ్చేవరకు అనేక ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి వస్తుందని, ఎరువులు పురుగుమందులు, డీజిల్ ,పెట్రోల్ ధరలు, ట్రాక్టర్ కిరాయలు, కోత కోత యంత్రాల కిరాయిలు, ఖర్చులు పెరుగుతున్నాయని, ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతున్నాయని, ఈ సంవత్సరం సీజన్ ప్రారంభంలో అధిక వర్షాల వలన నారుమడులు, యద జల్లినవి, నాట్లు వేసినవి కూడా డ్రైనేజ్ సౌకర్యం సరిగా లేక మునిగిపోవడంతో తిరిగి మరల నాట్లు వేయడానికి రెండు రెట్లు ఖర్చు పెరిగిందని, అన్ని కష్టాలకు ఎదురీది వ్యవసాయం చేస్తే పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను రావడంతో పనల మీద ఉన్నవి, నిలువు మీద ఉన్నవి కూడా నీటిలో నాని రైతు విపరీతంగా నష్టపోయి, మన జిల్లాలో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, ధాన్యం రంగు మారి పాయరావడంతో ధర తెగ్గొసుకుంటున్నారని, ఇన్ని కష్టాల మధ్య పండిన పంటను ఆర్‌బికేల ద్వారా అమ్మితే, జనవరి 16 తర్వాత రైతు ఖాతాలో ఇప్పటివరకు నగదు జమ కాలేదన్నారు. దీనితో రైతులు కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చేసిన ట్రాక్టర్ కిరాయిలకు, వ్యవసాయ కార్మికులకు, రెండో పంటగా వేసిన అపరాలకు పురుగుమందులు కొనుగోలుకు అప్పుల కోసం తిప్పలు పడాల్సి వస్తుందని, కావున ధాన్యం సొమ్ములను వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుచున్నాము అన్నారు. అలాగే రవాణా, కాటా కూలిచార్జీలుకూడా ఇచ్చి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి. రంగారావు, సహాయ కార్యదర్శి శీలం నారాయణ, శివనాగేశ్వరరావు, బాబురావు, రైతులు పాల్గొన్నారు.

కొడవలి బౌద్ధ మహాస్తూప పరిరక్షణపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : మండలంలోని కొడవలి గ్రామంలోని బుద్ధుని ధాతు గర్భ స్తూపం కొడవలి చారిత్రక బౌద్ధ మహాస్తూపంగా ప్రసిద్ధికెక్కింది. భారతీయ వారసత్వ సంపదగా, బౌద్ధ చారిత్రక కట్టడంగా ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రక్షణలో ఉన్నది. సర్వే నెం. 133/1లో సుమారు 372 ఎకరాలలో విస్తరించి ఉన్న ఆ బౌద్ధ వారసత్వ సంపదగా నిలిచిన కొడవలి బుద్ధుని ధాతు గర్భ స్తూపం ఉన్న కొండను మైనింగ్ పేరిట ధ్వంసం చేయబోతున్న విషయం తెలుసుకున్న వెంటనే అవిభక్త తూర్పు గోదావరి జిల్లాలో గల బౌద్ధులు, బౌద్ధ సంఘాలు సమావేశమై బుద్ధుని ధాతు గర్భ మహా స్తూపం పరిరక్షణే ధ్యేయంగా "కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ సమితి గత 2021వ సంవత్సరంలో బౌద్ధ మహా స్తూపం వద్ద భారతీయ వారసత్వ సాంస్కృతిక ఉత్సవం ఘనంగా నిర్వహించి, మైనింగ్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు నిలిపి వేయాలని మైనింగ్ డిపార్టుమెంటు సంబంధిత అధికారులను, జిల్లా కలెక్టర్‌ని, రెవెన్యూ డిపార్టుమెంటు అధికారులను, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులను కలసి వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. మైనింగ్ డిపార్టుమెంటు ఇచ్చిన మైనింగ్ తవ్వకాల అనుమతులు తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది. మళ్ళీ మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం, మైనింగ్ లీజుదార్లు తవ్వకాలు జరపడం ప్రారంభించడంతో మైనింగ్ తవ్వకాలు నిలిపివేయాలని ధర్నాలు నిర్వహించి, మళ్ళీ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా మైనింగ్ తవ్వకాలు నిలుపుదల చేయకపోవడంతో కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ సమితి అధ్యక్షులు అయితాబత్తుల రామేశ్వరరావు, పెయ్యల పావన్ ప్రసాద్ మరియు కోశాధికారి పంతగడ రాంప్రసాద్ సంయుక్తంగా హైకోర్టును ఆశ్రయించి పిల్ వేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కొడవలి బౌద్ధ మహా స్తూపం విస్తరించిన కొండపై సమగ్ర సర్వే జరపవవసిందిగా, బుద్ధుని ధాతు గర్భ స్తూపం విస్తరించిన కొడవలి కొండపై చేపట్టిన మైనింగ్ తవ్వకాలను నిలుపుదల చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. కొడవలి బౌద్ధ మహా స్తూప పరిరక్షణ సమితి తరఫున హైకోర్టుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

పొదిలి సత్యనారాయణను సత్కరించిన నాయి బ్రాహ్మణ సంఘాలు

విశాలాంధ్ర - గుడివాడ : భీమేశ్వరాలయం ట్రస్టీ పొదిలి సత్యనారా యణను నాయిబ్రాహ్మణ సంఘాలు నాయకులు ఘనంగా సత్కరించారు. గురువారం స్థానిక సత్యనారాయణ పురంలో ఆయన స్వగృహం వద్ద సంఘీయులు బంటుమిల్లి రోడ్డులోని భీమేశ్వరాలయం మెంబర్‌గా నియమితులైన పొదిలి సత్యనారాయణను దుశాల్వతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు డి.ఆర్.బి ప్రసాద్, చుండి బాబి, ద్రోణాదుల రామకృష్ణ, చుండి మధు, చిత్తాబత్తుల సాంబశివరావు, చుండి మహేష్‌కుమార్, హరికృష్ణ, చింతలూరు సత్యనారాయణ, మోహన్‌బాబు పాల్గొన్నారు

రాజ్యలక్ష్మి అమ్మవారి మహోత్సవాలు

విశాలాంధ్ర - నందిగామ : నందిగామ మండలం మాగల్లు గ్రామంలోని శ్రీ వైకుంఠ నారాయణ క్షేత్రంలో శ్రీ లక్ష్మీ నర సింహ స్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మ వారి జన్మదిన మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారుఏ ఎస్ ఎన్ సి సేవా ట్రస్ట్ సభ్యుల పర్యవేక్షణలో రెండవ రోజు గురువారం ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ అర్చక స్వాముల అంగర రాంబాబు ఆచార్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి విశేష అర్చనలు మూలమంత్ర హోమాది క్రతువులు పూజలు జరిగాయి, రాత్రి శ్రీవారిని శేష వాహన సేవ, సర్వభూపా ల ప్రత్యేక అలంకరణలో తిరుమాడవీధుల్లో మేళ తాళాలు మంగళ వాయిద్యాల,గోవింద నామస్మరణ నడుమ ఊరేగింపు లో భక్తులు పాల్గొన్నారు.నందిగామ పట్టణం శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో 71వ శ్రీరామ కోటి మహోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి, శ్రీ రమా సహిత సత్య నారాయణ వ్రతం లో భక్తులు పాల్గొన్నారు, సీతారామనామ సంకీర్తన సంఘం అధ్యక్ష, కార్యదర్శి,కోశాధికారులు పారేపల్లి సాయి బాబు,దుడ్డు నాగేశ్వరావు,పులిపాటి శ్రీనివాస్,సంఘ సభ్యుల పర్యవేక్షణలో నారాయణ సేవ లో భాగంగా అన్న ప్రసాద వితరణ లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవాలకు సహాయ సహ కారాలు అందించిన భక్తులకు శ్రీ సీతారామ నాభ సంకీర్తన సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

30న 'రన్ ఫర్ జీసస్'

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: ఈస్టర్ (పాస్కా) పర్వదినం పురస్కరించుకొని విజయవాడలోని అన్ని క్రైస్తవ సంఘాలు ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్ హెడ్స్ ఆధ్వర్యంలో వేలాదిమంది క్రైస్తవులు ఈ నెల 30వ తేదీన "రన్ ఫర్ జీసస్" (యేసు కోసం పరుగు) భారీ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ తెలిపారు. గురువారం సిద్ధార్థ పాలిక్లినిక్ రోడ్డులోని గాయత్రినగర్ మరనాత టెంపుల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రపంచ శాంతి కోసం ప్రతి సంవత్సరం ఈ "రన్ ఫర్ జీసెస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. విజయవాడలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాలలో కూడా ఈ "రన్ ఫర్ జీసెస్" కార్యక్రమాన్ని క్రైస్తవులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ "రన్ ఫర్ జీసెస్" ర్యాలీని 30వ తేదీ ఉదయం 5.30 గంటలకు బెంజిసర్కిల్ సమీపంలోని పటమట సెయింట్ పాల్స్ కథెడ్రల్ (చర్చి) ప్రాంగణంలో విజయవాడ కతోలిక పీఠం బిషప్ మోస్ట్. రెవ. బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సిఎస్ఐ) బిషప్ మోస్ట్. రెవ. బిషప్ జార్జ్ కొర్నెలియస్ తదితర ప్రముఖులు జండా ఊపి లాంఛనంగా ర్యాలీని ప్రారంభిస్తారని తెలిపారు. మరనాత టెంపుల్ రెవ. అల్లూరి విశ్వప్రసాద్ మాట్లాడుతూ ఈ భారీ "రన్ ఫర్ జీసెస్" ర్యాలీ సెయింట్ పాల్స్ కథెడ్రల్ నుండి 5.30 గంటలకు ప్రారంభమై సిద్ధార్థ పాలిక్లినిక్ రోడ్డు మీదుగా మదర్ థెరిస్సా సర్కిల్ గుండా గిరిపురం శిఖామణి సెంటర్ మీదుగా స్టేట్ గెస్ట్ హౌస్ దగ్గరలోని సియస్ఐ సెయింట్ పాల్స్ చర్చ్ ప్రాంగణానికి చేరుకొని ముగిస్తుందన్నారు. కనుక నగరంలోని క్రైస్తవులందరూ పెద్ద ఎత్తున పాల్గొని "రన్ ఫర్ జీసెస్" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, రెవ. అల్లూరి విశ్వప్రసాద్, రెవ. ప్రవీణ్ శీలం, రెవ. ఎస్. జయకుమార్ తదితర క్రైస్తవ ముఖ్య ప్రతినిధులు "రన్ ఫర్ జీసెస్" గోడపత్రిక (పోస్టర్)ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రెవ. ఇందుపల్లి కరుణానిధి, రెవ. బందెల దయానంద్, రెవ. విశ్వప్రసాద్, రెవ. శీలం ప్రవీణ్, రెవ. తూమాటి పాల్, రెవ. ఎస్. జయకుమార్, రెవ, బీరారాజు, రెవ. ఫిలిప్ తదితర క్రైస్తవులు పాల్గొన్నారు.

మిక్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఎల్. ఉమ ఆంగ్లంలో డాక్టరేట్ అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వంశీ కిరణ్ తెలిపారు. ఆంగ్ల విభాగంలో ఎ సైకో అనలిటికల్ స్టడీ ఆఫ్ ది సెలెక్ట్ నోవెల్స్ ఆఫ్ అనిత దేశాయ్ అండ్ శశి దేశ్పాండే అనే అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ యల్. ఉమ చేసిన పరిశోధనకు గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. తాను చేసిన పరిశోధనల వలన మనుషుల మానసిక పరిస్థితి గురించి, వారి ఆలోచన విధానం మరింతగా మెరుగు పరుచుకోవడానికి చాలా ఉపయోగ పడుతుందని డాక్టర్ ఎల్. ఉమ తెలిపారు. డాక్టరేట్ సాధించిన ఎల్. ఉమని మిక్ కళాశాల సీఈఓ డి. పాండురంగారావు, మేనేజ్మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్, వివిధ శాఖల అధిపతులు, అధ్యాపకులు కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.